

# సూర్య

www.suryaa.com

బుధవారం,16 జులై 2025

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

8 పేజీలు


## ఎంఎస్ఎంఈ పార్కుల కోసం
# భూములు గుర్తించండి..

- ప్రతీ నియోజకవర్గంలో 50 నుండి 100 ఎకరాలు చూడాలి
- విజన్ యాక్షన్ ప్లాన్ సమీక్షా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్






**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లాలో ప్రతీ నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు 50 నుండి 100 ఎకరాల భూమిని వెంటనే గుర్తించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని గోదావరిసమావేశపుహాలులో మంగళ వారం జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లపై అధికారులతోమంత్రి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ సెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్,బడేటి రాధాకృష్ణయ్య (చంటి),సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్,జేసి పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు స్వర్ణాంధ్ర@2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌లను ఏటా15 వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వచ్చే సమావేశం నాటికి విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాళికను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో సిద్ధంచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం

- తరువాయి 2లో..

## మరో 3 నెలల్లో
# 21 మున్సిపాలిటీలకు ఎన్నికలు

- కోర్టు కేసులు త్వరలో పరిష్కారం - విలీన గ్రామాల సమస్యలు లేకుండానే నిర్వహణ
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** విలీన గ్రామాలతో సంబంధం లేకుండా పురపాలక సంఘ ఎన్నికలు నిర్వహిస్తామని, ఫలితంగా 15వ ప్రణాళిక సంఘం నిధులు పురపాలక సంఘాలకు వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. స్థానిక 19వ వార్డులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని వార్డు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించారు.ఈక్రమంలో వార్డు లోని రహదారులు, మురుగు కాలవలు అస్తవ్యస్తంగా ఉన్నయని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే స్పందించిన మంత్రి నిధులు ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఎల్ అగ్రహారం వద్ద గల టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ రానున్న మూడునెలల్లో రాష్ట్రంలో 21 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహి స్తామని, కొన్ని మున్సిపాలిటీలలో

- తరువాయి 2లో..

## ఎస్.సిలు ఉపాధి అవకాశాలు
# సద్వినియోగం చేసుకోవాలి..

- సబ్సిడి ఋణాలు తీసుకొని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కావాలి




**భీమవరం,మేజర్‌న్యూస్ :** షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ మెంబరు(న్యూఢిల్లీ) వడ్డేపల్లి రామచంద్రర్. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ మెంబరు( న్యూఢిల్లీ) వడ్డేపల్లి రామచంద్రర్,షెడ్యూల్డ్.కులాల జాతీయ కమిషన్ డైరెక్టర్ (హైదరాబాద్) సునీల్‌కుమార్ బాబు సంయుక్తంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లాలో వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి అమలు చేస్తున్న సబ్సిడీ బ్యాంకు ఋణాలు, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై గృహ నిర్మాణం, పరిశ్రమలు విద్య,వైద్యఆరోగ్యం,రోడ్లు భవనాలు, పోలీస్, సాంఘిక సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖల వారీగా సమీక్షించారు.ఈ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్‌నయీమ్ అస్మి,అడిషనల్ ఎస్పీ

- తరువాయి 2లో..

## ష్యూరిటీ పేరుతో కూటమి ప్రభుత్వం మోసం

- వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ధ్వజం





**భీమవరం /నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ష్యూరిటీ పేరుతో ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వ తీరును ఎండగడతామని వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మంగళ వారం భీమవరంనియోజకవర్గంలో'బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పేదలందరికీ ఉపయోగపడే ఎన్నో పథకాలను అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోఅమలు చేశామన్నా రు. ఉన్నపథకాలను ఊడ బీకుతూ సుపరిపాలన అంటూ ప్రజలను మోసం

- తరువాయి 2లో..

## గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం

- రాజస్థాన్ పర్యటనలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ





**రాజస్థాన్ సిరోహి జిల్లా/ భీమవరం,మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ లక్ష సాధనలో గ్రామీణ అభివృద్దే కీలకపాత్ర అని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా

- తరువాయి 2లో..

## అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి పట్ల మంత్రి పార్ధసారధి హర్షం



**నూజివీడు,మేజర్‌న్యూస్ :**గోవా గవర్నర్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంనుంచిపార్టీలోనే కొనసాగు తూ, పార్టీ కష్టసుఖాల్లో వెనువెంట ఉంటూ పాలు పంచు కుంటూ, విలువలు, విశ్వసనీయతతో ముందుకు సాగిన గొప్ప రాజకీయవేత్త అశోక్ గజపతిరాజు అన్నారు, నీతి నిజాయితీకి నిలువుటద్దం అశోక్‌గజపతిరాజుఅని అభి వర్ణించిన మంత్రి కొలుసు, దాతృత్వానికి ప్రతిరూపం మన రాజుగారని మంత్రి తెలియజేసారు, పుట్టుంది రాజ వంశమైన పేద ప్రజల కష్టాలు,కన్నీరు,వారి ఆకలి,గుండె చప్పుడు తెలిసిన గొప్ప ప్రజా నాయకుడన్నారు. పుట్టింది సంపన్న కుటుంబంలోఅయిన ప్రజాసమస్యలపై స్పందిం చే మనసు ఆయనకే సొంతంఅనిమంత్రి పేర్కొన్నారు .విజయనగరం జిల్లాఅభివృద్ధికిఎంతోకృషి చేశారన్నారు .7.సార్లు శాసన సభకు, కేంద్ర

- తరువాయి 2లో..

# ఎంఎస్ఎంఈ పార్కుల కోసం భూములు గుర్తించండి..

**మొదటిపేజి తరువాయి**

కొత్తగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, ప్రధాన నగరం విజయవాడ ఏలూరు నగరానికి దగ్గరలో ఉండడం, జాతీయ రహదారి, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపుతున్నారని,జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన మంచి వాతావరణాన్ని కల్పించి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములను గుర్తించడంతోపాటు,ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువస్తారన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, జిల్లా స్థూల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యానికిగాను ఇప్పటివరకు 27యూనిట్లు ఏర్పాటుచేశామని, నూజివీడులో పెద్దతరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని, మిగిలినవి నిర్దేశించిన సమయంలోగా ఏర్పాటుచేస్తామన్నారు.

చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని, మిగిలిన నియోజకవర్గాలలో త్వరలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో 50 ప్రాంతాలలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని,వాటిలో మన రాష్ట్రానికి 3 ప్రాజెక్టులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తున్నామన్నారు.జిల్లాలో కొల్లేరు ప్రాంతాన్ని పెద్ద పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలో ఉందన్నారు. జిల్లాలో పరిశ్రమలఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామివేత్తలకు అవసరమైన భూములు అందించేందుకు,వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిర్దిష్టమైన సమయాన్ని నిర్ణయించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏలూరులో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, వారికి పరిశ్రమల ఏర్పాటులో అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనా అటవీ శాఖ వారు అభ్యంతరాల కారణంగా చేపట్టలేకపోతున్నారన్నారు.దెందులూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడినియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేయడం జరిగిందని,ప్రవాసాంధ్రులుపరిశ్రమలు ఏర్పాటుచేసేం దుకు ముందుకు వస్తున్నారన్నారు.ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ చింతలపూడి నియోజకవర్గంలో పంచాయతీయరాజ్, రహదారులు, భవనాలశాఖకు సంబందించిన రోడ్ల మరమ్మత్తులు,కొత్త రోడ్ల నిర్మాణాలపై బుధవారం సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో ఫుడ్ పార్క్ ఏర్పాటు, టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలనీ కోరారు.

శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతాన్ని ముంపు బారినుండి రక్షించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కిక్కిస, తూడు, గుర్రపు డెక్క ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పి శివకిషోర్,డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు,నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు,నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ యూనిట్ల కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**

రాజస్థాన్‌లోని సిరోహి జిల్లా, మౌంట్అబూబ్లాక్‌లలో రెండు రోజుల పాటు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పర్యటించారు. రెండో రోజు మంగళవారం మౌంట్ అబూ బ్లాక్‌లో పర్యటించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రధాని మోడీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు.మౌంట్అబూలోనీ బ్రహ్మ కుమారి ప్రధాన ఆశ్రమాన్ని సందర్శించారు. అనంతరం అయోధ్యలోని రామమందిర నిర్మాణంలో పాలుపంచుకున్న స్థానిక కార్మికులు, కళాకారులను కలిసి మాట్లాడారు. మౌంట్ అబూ గ్రామీణ ప్రాంతంలో కేంద్ర నిధులతో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక జాలోర్ ఎంపీ లుంబారామ్ చౌదరి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో అధికారులతో సుదీర్ఘంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో శ్రీనివాస వర్మ ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు.ఈ పర్యటనలో మాజీ ఎంపీలు, జిల్లా ప్రధాన అధికారులు, పంచాయతీ సభ్యులు, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లలో మౌలిక వసతులు లేక నివాసితుల తీవ్ర అవస్థలు

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరంలో 82 ఎకరాలలో నిర్మించిన టిడ్కో ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు కనీస మౌలిక సదుపాయాల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగునీటి కొరత, సరేనా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఇళ్ల నిర్మాణంలో లోపాలు వంటి సమస్యలు వారిని కుంగదీస్తున్నాయి. బొమ్మన జ్యోతి, కేత సూరమ్మ, నివాసితులు చెబుతున్నట్లుగా, ఇంటి పైకప్పు నుంచి పైపులు పగిలి స్లాబ్‌ల ద్వారా నీరు లీకవడం. డ్రైనేజీ వ్యవస్థ లేనందున ఇంటి చుట్టూ మురుగునీరు నిలిచి దుర్వాసనతో పాటు దోమల ఉధృతి పెరిగింది. ఫలితంగా డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయి, కనీసం ఇంటి వద్ద వేసిన చెత్తను మున్సిపాలిటీ సిబ్బంది తీసుకువెళ్లటం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఇదొక నివాసం కాదు, నరకం" అంటూ వాపోతున్నారు స్థానికులు.త్రాగునీరు సమస్యతో చిన్ని పిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోజూ బయట నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు చెప్పారు.

ఇళ్ల నిర్మాణ నాణ్యతపై కూడా వారు గట్టిగా ప్రశ్నిస్తున్నారు.'ఇవే తక్కువ ఖర్చుతో మనకిచ్చిన ఇళ్లంటున్నారు. కాని ఇవి ఎలా నివసించగలిగే స్థితిలో ఉన్నాయో చూడాలని ప్రభుత్వాధికారులు స్వయంగా రాగలరు' అని వారు కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని సిపిఎం పట్టణ నాయకులు వైకుంఠరావు అంటున్నారు. తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.'వేసవి,వర్షాలు ఏ కాలమైనా మా బాధలు మాకే. పేదలకు ఇచ్చిన ఇళ్లు అనుకోవచ్చు గానీ, నివసించగలిగే స్థితిలో ఉండాలి కదా" అంటూ మద్దుల భాగ్యం అనే మహిళ చెప్పిన వాక్యం అక్కడి పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది.

# ఎస్.సిలు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి..

**మొదటిపేజి తరువాయి**

వి.భీమారావు, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో,కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రర్ మాట్లాడుతూ ఎస్ సీ,ఎస్టీ,బీసీ, వర్గాల వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్స్ అనుగుణంగా నిబంధనల మేరకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.విధుల నిర్వహణలో ఎవరి ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధకతో అధికార యంత్రాంగం పనిచేసి పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కమిషన్ తగు చర్యలు తీసుకోవడానికి వెనుకాడదన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు మంచి పోషకాహారం అందించాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల,బాలింతల ఆరోగ్యం పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్సీ కులాలకు చెందిన వారి భూములను అన్యాక్రాంతం చేసేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అడిషనల్ ఎస్పి వి.భీమారావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఆర్డీవోలు,జేసి కె.రాహుల్ కుమార్ రెడ్డి, డిఎస్పిలు,తదితరులు పాల్గొన్నారు.

# మరో 3 నెలల్లో 21 మున్సిపాలీటీలకు ఎన్నికలు

**మొదటిపేజి తరువాయి**

కోర్టు కేసులు ఉన్నాయి వాటిని నెల రోజుల్లో పరిష్కరించు కునేలా చర్యలు తీసుకొని మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తాం అన్నారు. విలీన గ్రామాల సమస్య లేకుండానే మున్సిపల్ ఎన్నికలకు వెళతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. దీంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, పాలకొల్లు మున్సిపాలిటీలకు త్వరలో ఎన్నికలు జరిగేఅవకాశం ఉంది. తాడేపల్లిగూడెం విమానాశ్రయ భూముల్లో పేదలకు పట్టాలు ఇస్తాం. ముందు స్థల వర్గీకరణ పూర్తి కావాలి. ఈ ప్రక్రియ పూర్తి చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని అధికారులు కూడా ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకొని 120 అడుగుల రోడ్డు 80 అడుగులకు కుదించిన సంఘటనలపై నివేదిక తీసుకున్నాం దీనిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విచారణ పూర్తి చేసి ముఖ్యమంత్రితో చర్చించి తాడేపల్లిగూడెం తణుకుప్రాంతాల్లో టిడిఆర్‌బాండ్లు అవకతవక లపై చర్యలు తీసుకుంటామన్నారు.

టిట్కో ఇల్లు సమస్యల పరిష్కరిస్తాం. వైసీపీ ప్రభుత్వంలో టిట్కో ఇల్లు ఇవ్వకుండా ఇచ్చినట్టుగా బ్యాంకు నుంచి రుణాలు చూపి ఇబ్బందులకు గురి చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు నష్టం జరగకుండా బ్యాంకులకు రూ.140 కోట్లు చెల్లించినట్లు మంత్రి వెల్లడించారు. టిట్కో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలంటే మరో 7వేల కోట్ల రూపాయలు కావలసి ఉంది. కేంద్రం 4,500 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని అయితే మిగిలిన 2,500 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ఖజానా లేదని మంత్రి వివరించారు.

దీనిపై ముఖ్యమంత్రి త్వరలో చర్యలు తీసుకుం టారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక బోర్డు చైర్మన్, టిడిపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

# ఘూరిటీ పేరుతో కూటమి ప్రభుత్వం మోసం

**మొదటిపేజి తరువాయి**

చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు అన్నారు. ఇటీవల కాలంలో వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు తగ్గించేందుకు ఆధార్ వెరిఫికేషన్ పేరుతో పర్సంటేజ్ తగ్గించేస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వ తీరును వైసిపి వ్యతిరేకిస్తూ ఆందోళన చేపడుతదన్నారు.

భీమవరం నియోజకవర్గం సమన్వయకర్త చిన్నమిల్లి వెంకట రాయుడు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల ,ఎమ్మెల్సీకావూరు శ్రీనివాస్,జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింగరావు, ఎంపీపీ నర్సింబాబు, డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ మేడిద జాన్సన్,భీమవరం టౌన్ అధ్యక్షులు రామరాజు ,మండల అధ్యక్షులు జల్లా కొండయ్య ,వీరవాసరం మండల అధ్యక్షులు చవ్వకుల సత్య నారాయణ ,యూత్ వింగ్ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి సందీప్, జిల్లా మహిళా అధ్యుషురాలు కోడి విజయ లక్ష్మీ ,స్టేట్ యూత్ వింగ్ సెక్రటరీ మనుకొండ ప్రదీప్,బూత్ కమిటి జిల్లా అధ్యక్షులు డీవీడీ ప్రసాద్, వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులు ఇంటి సత్యనారాయణ,వివిధ హెూదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి పట్ల మంత్రి పార్ధసారథి హర్షం

**మొదటిపేజి తరువాయి**

పౌర విమానాల శాఖ మంత్రిగా సేవలందించి జిల్లా రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.

అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి దక్కడం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా మా అందరికీ ఎంతో గర్వకారణం అన్నారు,ఏ పనిలోనైన నిబద్ధతతో, నిజాయితీ గా పని చేయడం ఆయనకే సొంతం అని అభివర్ణించిన మంత్రి కొలుసు పార్ధసారధి.

# ఛాంబర్స్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు డిగ్రీ హానర్స్ కోర్సులపై అవగాహన




**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో 2025 – 26 సంవత్సరపు మొదటి సంవత్సర విద్యార్థులకు డిగ్రీ హానర్స్ కోర్సులపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసాపురం ఆర్డీవో దాసిరాజు అతిథులుగా పాలకొల్లు తహసిల్దార్ వై. దుర్గా కిషోర్ జ్వాలప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా దాసిరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంత కష్టమైనా సబ్జెక్టు అయిన కష్టంగా కాకుండా ఇష్టంగా మార్చుకుని చదువుకోకపోతే భవిష్యత్తు జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, సామాన్య కుటుంబానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు కు సైతం సామాజికంగా, ఆర్థికంగా ఒక మంచి హోదాను కల్పించుట ఒక విద్య ద్వారానే సాధ్యమగునని అన్నారు. తహసిల్దర్ వై దుర్గా కిషోర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో డిగ్రీ మూడు సంవత్సరాలు చదువు అత్యంత ముఖ్యమైనదని,అటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ ఇటు కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించుకొనుటకు వీలుగా ఉంటుందని, నూతన విద్య విధానంలో బహు ఐచ్ఛికాలు ఉండుట చేత విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని,ఛాంబర్స్ యాజమాన్యం విద్యార్థులకు ఇచ్చు ఫీజు రాయితీలకు తాను ముగ్ధుడనైనానని అన్నారు. కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు మాట్లాడుతూ ఛాంబర్ యాజమాన్యం, కరికు లంకు అనుగుణంగా అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్లు , గ్రంథాలయము తీర్చుట ద్వారా విద్యార్థులు అభ్యాసన పటిమను అలవర్చుకుంటున్నారని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతన విద్యా విధానానికి అనుగుణంగా తమ కళాశాల కోర్సులు, స్కిల్ డెవలప్మెంట్ క్లాసులు,మెంటరింగ్ విధానం ద్వారా తమ విద్యార్థులకు అత్యుత్తమ బోధనను అందించడం జరుగు తుందని తెలిపారు. ముఖ్య అతిథితులైన దాశిరాజుని, వై దుర్గా కిషోర్‌ని కళాశాల యాజమాన్యం దుశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ ఆర్. ప్రవీణ్ భాను , ఛాంబర్స్ సెక్రటరీ కటారి నాగే oద్ర కుమార్ ,దేవరపు లక్ష్మీనారాయణ ,అడబాల రమణ, నూరి భాస్కర రావు ,మామిడి బాబు ,నెలకొర్తి సత్యనారాయణ, అధ్యాప కులు ఎస్ రవికుమార్ , రాధా మాధవి ,జానకి రామయ్య,మీనా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెందాలి : నాగ తులసిరావు




**నరసాపురం, మేజర్‌న్యూస్ :** మండలం లోని రుస్తుం బాధలో గల హస్తకళల ఎగుమతిప్రోత్సాహకసంస్థ (ఈపిసిహెచ్) – అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ వారు నిర్వహించిన గురు శిష్య హస్తశిల్ప్ పరిశిక్షన్ క్రోచెట్ లేస్ ప్రోగ్రాంను మంగళవారం ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను నాగ తులసి రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోచెట్ లేస్ క్రాఫ్ట్ పై శిక్షణ తీసుకుంటున్న మహిళలు స్వయంకృషితో అభిరుది చెందాలనదే శిక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు.వృత్తి నైపుణ్యాని పెంపండించుకోనందుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ మహి ళలకు టూల్ కిట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్,డెవల ప్మెంట్ కమిషనర్ హస్తకళలు, జౌళి మంత్రిత్వ శాఖ అపర్ణ,అడ్డగళ్ల బాబా,ఈపిసిహెచ్ సబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని రైలు ఢీకొని వృద్ధుడు మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని రైలు ఢీకొని మంగళవారం ఉదయం వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు నగరంలోని వట్లూరు రైల్వే గేటు సమీపంలో చోటుచేసు కుంది. మృతి చెందిన వృద్ధుడు (50 నుండి 55) ఏళ్ల మధ్య వయసు కలిగి ఉంటాడని,నలుపు తెలుపు రంగు జుట్టు కలిగి ఉన్నాడని, సిమెంటు రంగు నిలువు చారలు కలిగిన పొడుగు చేతులు చొక్కా, గోధుమరంగు ప్యాంటు ధరించి ఉన్నాడనీ రైల్వే పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసినవారు రైల్వే ఎస్సై సైమన్ 99892 19559 నెంబర్‌కు సంప్రదించాలని రైల్వే ఎస్సై సూచించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధ్యవర్తిత్వంతో సామరస్య పరిష్కారం



**కైకలూరు, మేజర్ న్యూస్,** మధ్యవర్తిత్వం – దేశం కోసం కార్యక్రమం పై జూనియర్ సివిల్ జడ్జ్ ఎం శివ కిరణ్ ,న్యాయవాదుల ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణం నుండి కైకలూరు ప్రభుత్వ హాస్పటల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ , సుప్రీంకోర్టు మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ వారి ఆదేశానుసారం రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 'కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్థ' 90 రోజుల పాటు మీడియేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించుచున్నారు. శిక్షణ పొందిన మీడియేటర్లు మీ కోర్టు కేసులలో మధ్యవర్తిత్వం చేసి మీకేసులను సుహృద్భావ వాతావరణం లో పరిష్కరించుటకు కృషి చేస్తారు. కక్షిదారులు న్యాయవాదులను సంప్రదించి కేసులను మధ్యవర్తిత్వమునకు రిఫర్ చేసుకోవాలి మధ్యవర్తి నిష్పక్షపాత తటస్థ వ్యక్తి. ఇరు పక్షాల మధ్య సంభాషణను నిర్వహిస్తారు. ఇరు పక్షాల మధ్య సమాచారం ఇచ్చి పుచ్చుకోవడానికి మార్గాన్ని కల్పిస్తారు. అంగీకారానికి రావడానికి వున్న అవరోధాలను గుర్తించి ఇరు పక్షాల ప్రయోజనాలు గుర్తిస్తారు.అంగీకార పరిష్కార నియమాలను తయారుచేస్తారు. వివరాలకు : 08672–223049,ఉచిత న్యాయ సహాయం కోసం – 15100.ను సంప్రదించా లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్రమూర్తి, పవన్ కాంత్, రాంప్రసాద్, జితేందర్, గంగాధర్ రావు, శంకర శాస్త్రి, రమాదేవి, వేంపాటి సాయి సత్యనారాయణ,కోర్టు సిబ్బంది మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ వారు టౌన్ అండ్ రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

## విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్న కూటమి ప్రభుత్వం



**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక కైకలూరు 111వ బూత్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సారథ్యం లో శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి సుపరిపాలనలో – తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.తెలుగు మహిళ కార్యదర్శి శీలంకృష్ణవేణి మాట్లాడుతూ ప్రతిఇంటికి సంక్షేమాన్ని తీసుకువెళ్లాలన్నదే చంద్రబాబు సంకల్పం అన్నారు. రాష్ట్రంలో మెరుగైన పాలన వైపుముందడుగు వేస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే విధంగా దేశానికితలమానికంగా నిలిచేలా సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉదాశీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన




**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** దీర్ఘ కాలంగా అనేక సమస్యలు పరిష్కారం లేకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరి పట్ల నిరసనగా భీమవరం కలెక్టరేట్ వద్ద మంగళవారం ఉదయం ధర్నా నిర్వహించడం జరిగిందని పెన్షనర్స్ సంఘం మండల శాఖ కార్యదర్శి పాలా ప్రసాద రావు తెలిపారు.మండలంలోని మార్టేరు, నెగ్గిపూడి,జుత్తిగ, వనంపల్లి,పొలమూరు,పెనుమంట్ర, అలమూరు, నెలమూరు తదితర గ్రామాల నుండి పెన్షనర్స్ హాజరు అయ్యి, ధర్నాలో పాల్గొన్నారని సంఘ అధ్యక్షులు తామాడ సత్యనారాయణ అన్నారు.

## పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణములోని బూత్ నెంబర్ 17, 25లలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు,రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు లు అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కూటమిపాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ఆకుల.భుజంగ రావు,పార్టీ అధ్యక్షులు రెడ్డి సూర్యనారాయణ, కోరాడ పాపారావు, కొలసన శ్రీ పద్మ,దివి వెంకటేశ్వరరావు, గంధం సత్యంబాబు, తిరుమణి శశిదేవి, అప్పన్న రమేష్,ఉదయగిరి అచ్యుతరామయ్య, సంకు భాస్కర్ నాయుడు, మల్లాడి మూర్తి,నంద ఆర్కే, సుంకరలేని బాబు,భారత్ శ్రీహరి.తాడివాడ రమేష్, కోటిపల్లి గోపాలం,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 9 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు త్రి సభ్య కమిటీలు



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** పెనుమంట్ర మండలంలోని మొత్తం తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పి.ఏ.సి.ఎస్ )గాను ఎనిమిది సంఘాలకు త్రి సభ్య కమిటీలకు నియామకాలు జరిగినట్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్, మండల లెవెల్ అధికారి ఎం.ఎం.రెహమాన్ మంగళవారం ఇక్కడ తెలిపారు. ఈ మేరకు పెనుమంట్ర పి.ఏ.సి.ఎస్. కు ఛైర్ పర్సన్ గాజవ్వాది సురేష్, పర్సన్స్‌గా సత్తి సత్యనంద రెడ్డి, పొన్నమండ విజయ నరేష్,జుత్తిగ సొసైటీకి ఛైర్ పర్సన్‌గా వీరవల్లి రాంబాబు, పర్సన్స్‌గా గుత్తుల శ్రీను, పోతంశెట్టి వెంకట రెడ్డి,మాముడూరు సొసైటీకి ఛైర్ పర్సన్‌గా భైరిశెట్టి దుర్గారావు, పర్సన్ గా దేవ త్రిమూర్తులు, దారపురెడ్డి కృష్ణ,ఎస్.ఐ. పర్రు సొసైటీ ఛైర్ పర్సన్‌గా నడింపల్లి సత్య నారాయణ రాజు, పర్సన్స్ గా వెలగల ప్రభాకర రెడ్డి, వనం వెంకట శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. పొలమూరు సొసైటీ ఛైర్ పర్సన్‌గా కండిబోయిన శ్రీనివాస్, పర్సన్స్‌గా పసుపులేటి నాగ ధనలక్ష్మి, చీపురుపల్లి ఆంజనేయులు,అలమూరు సొసైటీ ఛైర్ పర్సన్‌గా కోయ నాగ వెంకట పోతురాజు,పర్సన్స్‌గా కడలి ఏడుకొండలు, పెనుమత్స రాఘవ రాజు,సత్యవరం సొసైటీ ఛైర్ పర్సన్‌గా మైగాపుల నాగ వెంకట శ్రీరాములు, పర్సన్స్‌గా దిగుమర్తివేణు,కట్టా సత్యనారాయణ, కొయ్యేటి పాడు సొసైటీ ఛైర్ పర్సన్‌గా పాలా భోగేశ్వరరావు, పర్సన్స్‌గా సత్తి భామిరెడ్డి,పమ్మి సంజీవరావులు నియామకం అయ్యారని ఆయన పేర్కొన్నారు. మండలంలో వెలగలేరు సొసైటీ నియామకాలు తప్ప మొత్తం ఎనిమిది సొసైటీ లకు పూర్తి అయ్యాయని ఆయన అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సంతోష్ కుమార్



**నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఏరియాఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈ స్థానంలో డా సుప్రియా కొనసాగారు. వ్యక్తిగత కారణాలతో ఈ పదవిని స్వచ్ఛందంగా వదులుకుంటున్నట్లు జిల్లా ఉన్నతాధికారులకు ఆమె లేఖ రాశారు. సియస్‌యస్ డాక్టర్ సంతోష్ కుమార్‌కి నర్సాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా నూతన బాధ్యతలు అప్పగించారు.

## మార్టేరు పరిశుద్ధ మత్తయి లూథరన్ నందు సువార్త కూడిక



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మార్టేరులో పరిశుద్ధ మత్తయి లూథరన్ సంఘంనందు సోమ వారం సువార్త కూడికను నివసించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రదర్ పి.జేమ్స్ పాల్గొని సువార్తను దేవుని మాటలను వివరించారు,యవనస్తుల యవ్వన ప్రాయంలో దేవుని యందు భయభక్తులు కలిగి ఉండాలని క్రీస్తును కనిపరుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ. క్రిస్టాఫర్,సిఆర్. సూర్య ప్రకాష్, తాడి నరసింహమూర్తి (పండు),ఝాన్సీ రాణి, మాత శ్యామ్ బాబు,శాంతి,పిసిసి మెంబర్ నెల్లి శ్రీనివాస్, సుజాత, నల్లి రాజు, శాంత కుమారి, సంఘ పెద్దలు, సంఘస్తులు, వివిధ గ్రామాలనుంచి వచ్చిన సంఘ కాపరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తపాడు సొసైటీ అధ్యక్షులుగా కారెం బాబురావు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపాడు ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా కారెం బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన బాబురావుని ఇరగవరం మండల ఎస్.సి.సెల్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సొసైటీ అభివృద్ధి అత్సవ్యాస్తంగా ఉందన్నారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. రైతుల సంక్షేమనికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతులు, మహిళభివృద్ధి టి.డి.పి కే సాధ్యమన్నారు. మునుపెన్నాడు లేని విధంగా సొసైటీల అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టి.డి.పి నాయకులు చుక్కా సాయిబాబు,చోడే సంజీవరావు, సాకా రామాంజనేయులు ,బొంత చిట్టి బాబు, గెడ్డం లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక నాగేంద్ర కాలనీ,తోటకూర దిబ్బ,ఎంపీపీ స్కూల్ పరిసర ప్రాంతాలలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశానుసారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని డివిజన్ ఇంచార్జ్ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులతో ఇంటింటికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సంవత్సర కాలంలో ప్రజలకు ఏఇబ్బందివచ్చిన ఆదుకోవడమే కాక సూపర్ సిక్స్‌లో అధిక శాతం మొదటి సంవత్సరం లోనే నిర్వహించటం జరిగిందన్నారు. ఆగస్టు నెలలో రైతు రుణమాఫీతో పాటు స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి జరగవలసిన సంక్షేమ వివరాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ నారా లోకేష్ ఆలోచన మేరకు ఇంటింటికి వెళుతున్నప్పుడు ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందం వ్యక్తమవుతుందని ఆంజనేయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పరసా రాంబాబు ప్రధాన కార్యదర్శి మన్నెం కృష్ణ ,డివిజన్ నాయకులు మా ఊరి గంగాధర్, రమణ ,పర్సా ప్రసాద్ తదితరులు పాల్గొని సుమారు 50 ఇళ్ళలోని వారిని కలిసి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.

## ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా అవగాహన




**ఏలూరు, మేజర్ న్యూస్ :** స్థానిక దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో, ఏలూరులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమ%శీ%లో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డి. భూషణం,కే.రామచంద్రరావు ట్రైనింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు. మొదటగా డి. భూషణం మాట్లాడుతూ వివిధ రంగాలలో అందుబాటులో ఉన్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. దివ్యాంగులు తమ శారీరక లోపాలను అధిగమించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇది వారిని ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతగానో సహాయపడుతుంది” అని ఉద్ఘాటించారు. అనంతరం జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ‘దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను గురించి, దివ్యాంగులైన యువతకు నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకతపై అవగాహన” కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,డి.డి.ఆర్.సి.సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### రాపాక కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని సుమారు (45-50) సం.లు. మద్య గల వయస్సు వ్యక్తి శవం రాపాక కాలువలో కొట్టు కొనివచ్చింది. వ్యక్తి శవం డ్రాయిర్ కలిగి కుళ్లి, ఉబ్బి, చర్మం ఊడి గుర్తు పట్టుటకు వీలు లేకుండా ఉన్నట్లు, మంగళవారం శివదేవుని చిక్కల గ్రామ విఆర్ఓ ఇచ్చిన రిపోర్ట్‌పై పాలకొల్లు రూరల్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతిని గురించి వివరాలు తెలిసినవారు పాలకొల్లు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైని ఫోన్ నెంబర్ 9440796669, 08814222233 సంప్రదించాలని తెలిపారు.

## చెత్త సేకరణను పరిశీలించిన సీఈవో





**లింగపాలెం, మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నిరంతరం చెత్త సేకరణ జరుగుతున్న విధానాన్ని మంగళవారం జిల్లా పరిషత్ సిఇఓ శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామపంచాయతీ పరిధిలో గృహాలలో చెత్త సేకరణ జరిగే విధానాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి హరిత రాయబారులకు అందించాలని సూచించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ శాతము తక్కువగా ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించి ఐవిఆర్ఎస్ కాల్స్ విషయంలో పురోగతిని సాధించాలా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వాణి,డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శి కె పాపయ్య పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎపి కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ అధ్యక్షులుగా ఐసిఎం బిషప్ జాన్ ఎస్.డి.రాజు






**– రాష్ట్రంలోని క్రైస్తవులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు కృషి**

**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ సి.యస్.ఐ దర్శన్ హాలు నందు మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ జనరల్ బాడీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఐసీఎం సంఘాల అగ్రపీఠాధిపతులు బిషప్ జాన్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో యన్.సి.సి.ఐ వైస్ ప్రెసిడెంట్ రెవ.శామ్యూల్, జనరల్ సెక్రటరీ రెవ. ఆసీర్ ఎబినేజర్ , ఏపీసీసీ ఉపాధ్యక్షురాలు స్వర్ణ లత, ట్రెజరర్ డా.జయ రావు పాల్గొన్నారు. సి.ఎస్.ఐ.చర్చ్ బిషప్ కోర్నేలియస్, సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చ్ బిషప్ విజయ్ భాస్కర్, ఐ.పి.సి. రెవ. నోయల్ శామ్యూల్, జి.యస్.ఈ.ఎల్.సి. డా.అబ్రహాం, బిలివర్స్ ఈస్టర్న్ చర్చి బిషప్ వర ప్రసాద్, ఈ.సి.ఐ బిషప్ ప్రేమ్ కుమార్, మెట్రోపోలీటన్ మిషన్ చీఫ్ పాస్టర్ రెవ సంగీత రావు,న్యూ అపోస్టాలిక్ చర్చి బిషప్ ప్రేమ్ కుమార్, రక్షణ సైన్యం మేజర్ ఆనంద్ సింగ్, సి.బి.సీ.యన్.సీ, ఏ.ఈ.ఎల్.సి., మెనోనైట్ బ్రెదరెన్ చర్చ్ఎబైబిల్ మిషన్ ప్రతినిధులు ,ఇండియన్ ఎవాంజెలికల్ చర్చ్, ఏ.సి.టీ.సి ప్రిన్సిపాల్, బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు రెవ.విక్రమ్,తదితర సంఘాల వారు పాల్గొన్నారు. సి.ఎస్.ఐకడప డయోసిస్ బిషప్ డా.వర ప్రసాద్ వాక్యపరిచర్య చేశారు. ఈ జనరల్ బాడీలో ఏపీసీసీ నూతన అధ్యక్షుడిగా ఐసీఎం సంఘాల అగ్రపీఠాధిపతులు బిషప్ నక్కా జాన్ యస్ డి రాజు, ఉపాధ్యక్షుడుగా సి.యస్.ఐ కృష్ణ గోదావరి అధ్యక్ష పీఠం బిషప్ జార్జ్ కోర్నేలియస్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. క్రైస్తవులకు ప్రభుత్వ పథకాలపై చర్చించి ప్రభుత్వంతో తగిన ఏర్పాట్లు చేయుటకు తీర్మానించియున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను, యన్.సి.సి.ఐ , ఏపీ సీసీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం అంతా ఏపీసీసీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డా.గోవాడశామ్యూల్సుధీర్ నిర్వహించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు

**– నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు**



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్ :** పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు కుటుంబ సమేతంగా మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు స్వామివారి కరుణ కటాక్షాలు పొందేందుకు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడించారు.తిరుమల దేవస్థానంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ దంపతులు, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి దంపతులు, జనసేన నాయకులు కుమార్ నాయుడు దంపతులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు రాష్ట్రంలో రక్షణ కరవు

**– బీసీ సెల్ అధ్యక్షులు గుడాల సురేష్**



**యలమంచిలి,మేజర్న్యూస్ :** కృష్ణాజిల్లా జడ్పీచైర్ పర్సన్ ఉప్పాల హారిక దంపతుల మీద కూటమి నాయకులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సెల్ అధ్యక్షులు గుడాల సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకుఆయన మంగళవారం ఒక ప్రకటనలు విడుదల చేశారు రాష్ట్రంలో ఒక బీసీ మహిళ జడ్పీ చైర్మన్ కే రక్షణ లేకపోతేఇక సామాన్య మహిళలకు, రక్షణ ఏది అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వారి మీద దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దాడి చేసిన వారిని వదిలేసి హారిక దంపతులను కారు ఎక్కించి పంపించివేయటం దుర్మార్గమని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం, వపోలీసువారు న్యాయంగా వ్యవహరించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు బిసి వైసిపి నేతలు కోరుతున్నారు దాడిని ఖండించిన వారిలో కోప్పడి శ్రీనుబాబు,కవురు గోపి,కళ్యాణం గంగాధర్,దొంగ విజయ్, కుక్కల బాలచంద్రన్, అనిశెట్టి ధర్మ రావు,గుబ్బల వాసు, అనిశెట్టి మల్లికా, కంబాలసత్యశ్రీ, కడలి సునీత నరసింహస్వామి, కొల్లు మాధవరావు,మోకా ప్రేమ్ చంద్, కడిమి బాలరాజు, పితాని శ్రీనివాస్, తదితరులున్నారు.

# తిరిగి వచ్చిన తరలిపోయిన గురుకుల పాఠశాల

**– మంత్రి డా.నిమ్మల రామానాయుడు చొరవ**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** జూన్ 30వ తేదీన పాలకొల్లు నుండి తరలిపోతున్న గురుకుల పాఠశాల అనే వార్త సూర్యలో ప్రచురతమయ్యింది, ఎలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామంలో బిల్డింగ్ అసౌకర్యాలతో ఉండటంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎస్ఎఫ్ఐ ఆందోళన చేపట్టి ప్రిన్సిపల్ పై ఒత్తిడి తీసుకొచ్చారు, బాత్రూములు మంచినీటి సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడ్డ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు,ఈ విషయాన్ని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి పాలకొల్లు లో గతంలో ఉన్న భవనంలోకి మారుస్తున్నారు, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ప్రిన్సిపల్ విఆర్లో పెట్టినట్టు తెలిసింది.

# ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంధన వనరులపై అవగాహన



**ఆగిరిపల్లి,మేజర్న్యూస్:** మండల పరిధి గోపాలపురం గ్రామంలో గల ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మంగళవారము పవర్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఛీఫ్ ఇంజనీర్ టి. శైలజ ఆధ్వర్యంలో పునరుత్పాదక ఇందన వనరులపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా'ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ పునరుత్పాదక ఇందన వనరుల ప్రాముఖ్యత గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రిడ్ ఇండియా ఛీఫ్ ఇంజనీర్ కె.బి.వి. రామ్ కుమార్ సాంప్రదాయేతర ఇందన నిర్వహణ,సామర్థ్యం గురించి ఎ.పి. ట్రాన్స్కో ఇంజనీర్లందరికీ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా' సి.నాగభాస్కర్, ఇ.ఇ.ఇ.విభాగాధిపతి,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా'ఎన్. సాంబశిరావు మాట్లాడుతూ ఎ.పి. ట్రాన్స్కో,పవర్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెట్ట మీద సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మెట్ట మీద సబ్ స్టేషన్ పరిధిలో బైపాస్ రోడ్డు లైన్ మీద చెట్ల కొమ్మలు తొలగించు నిమిత్తం ఈ నెల 16వ తేదీ ఉ 7.30 గం.ల నుండి మ ఒంటి గంట వరకు విద్యుత్ సరాఫరకు అంతరాయం కలుగుతుందని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బైపాస్ రోడ్డు ,ఉప్పల మెట్ట, గవర్నమెంటు హాస్పిటల్ ఏరియా, సుబ్బంపేట , ముత్యాలమ్మ, రాజీవ్, ఎన్టిఆర్ నగర్, గరుడపక్షి కాలనీలో గల అన్ని రకాల సర్వీసులకు, నిమ్మలగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 24 గం లైన్ వేయుటకు కట్టపాదుల గూడెం గ్రామానికి వ్యవసాయ,గృహ విద్యుత్ సరఫరాలో అంతరాయం.కనుక వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో రెండు ఫీజర్ బాక్సులు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో రెండు ఫిజర్ బాక్స్ లను ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు ఏర్పాటు చేశారు. వీటిని మంగళవారం ఫౌండేషన్ సభ్యులు కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు మాట్లాడుతూ ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా 2015లో నాలుగు పేజర్ బాక్సను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఎక్కువమంది వినియోగించుకోవడంతో సరిపోవడంలేదని ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు భావించి మరో రెండు కొత్తవి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కైలాస రథం ద్వారాను సేవలు అందుతున్నాయని తెలిపారు. 2005లో మంత్రి రామానాయుడు రాజకీయాల్లోకి రాకముందే మదర్ తెరిసా స్ఫూర్తితో ఆయన తండ్రి ధర్మారావు పేరుతో ఫౌండేషన్ సంస్థను స్థాపించి ఆనాటి నుంచి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ,రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కునూర్ వైద్యశాలకు ఇద్దరు డాక్టర్లు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు శ్రీనివాస్,రమేష్ సాధారణ బదిలీలో భాగంగా వేరే మండలాలకు వెళ్ళటం వల్ల వారి స్థానంలో కొత్తగా కడప నుండి డాక్టర్ ఉదయ్,ప్రకాశం నుండి సుప్రియ అను ఇద్దరు వైద్యులు కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగింది.

వారికి హాస్పిటల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్యం చేస్తామన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు





**– ఆయిల్ పామ్ ,కోకోతో పాటు**

**అంతర్ పంటలు వేసుకుని లాభాలు పొందాలి**

**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు మండలం సీతంపేట శివారు పంటపొలాలు మధ్యన మంగళవారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ 2025–26 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని పిలుపుని చ్చారు. దేశంలో వంట నూనెల వినియోగం పెరగడంతో విదేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహానికి చర్యలు చేపట్టిందన్నారు. ఏలూరు జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో పాటు ఎటువంటి భారీ పరిశ్రమలు లేవన్నారు.

అంతర పంటలతో కలిపి ఆయిల్ పామ్ సాగు వల్ల ఎకరాకు సుమారు రెండు లక్షల వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు.ప్రతి రైతుకు 50ఐ40 సైజు టార్పాలిన్లు ఖరీఫ్ పంట లోపుగా 50 శాతం సబ్సిడీతో అందిస్తామని తెలిపారు.శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు మండలంలో అనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు, ఈరోజు ఇన్చార్జి మంత్రిగా నాదెండ్ల మనోహర్ ఫామ్ ఆయిల్ మొక్కలను నాటారని సందర్భంగా గుర్తు చేశారు. డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ పామ్ , కోకో సాగుపై ప్రమోట్ చెయ్యాలని సూచించారు. ఆయిల్ పామ్ గెలలు కోసే సమయంలో నిరుపేదలు కరెంటు షాక్ గురై మరణిస్తున్నారని, పూర్తి సబ్సిడీతో గెలలు కోసే కరెంటు ప్రవహించని పరికరాలను అందించాలని అన్నారు అనంతరం ఇటీవల విద్యుత్ఘాతంతో మరణించిన కుటుంబానికి స్థానిక దాతలు అందించిన 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, విజయవాడ ప్రాంతీయ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి యస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా,వివిధ శాఖల మండల అధికారులు రైతులు,స్థానిక ప్రజలు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డా.కెఎల్ రావుకు ఘన నివాళులు



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్లో పద్మభూషణ్ డాక్టర్ కానూరి లక్ష్మణ రావు (కె.ఎల్.రావు) 123వ జయంతి కార్యక్రమాన్ని ఎన్జీవోస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఇంజినీర్లు, ఇరిగేషన్ సిబ్బంది కెఎల్రావుకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ పమ్మి నాగార్జున రావు, నీరు– ప్రగతి ఎస్ఇ వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవ ప్రకాష్ ,రిటైర్డ్ ఇంజనీర్లు రేవు సతీష్ కుమార్. ముక్కామల వెంకట కృష్ణారావు,ఏనుగపల్లి శ్రీరామమూర్తి, డిప్యూటీ ఎస్ఇలు కలిగితి రాజు,పుట్టా ధనుంజయ్,డీఈఈలు దేవరకొండ వెంకటేశ్వర్లు,పిడుగు గనిరాజు, పి.సీతారాం,హెడ్ క్వార్టర్స్ అసిస్టెంట్ ఇంజినీర్ ముసునూరి శివ కృష్ణ పాల్గొన్నారు.

అదేవిధంగా రాష్ట్ర జెఏసి నాయకులు ఆర్ యస్ హరనాథ్,ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నెరుసు రామారావు, మహిళా విభాగం ప్రతినిధులు ఎలుబాడి సత్య భారతి,దంగేటి కృష్ణవేణి..పాల నాగ శిరోమణి.. ఇరిగేషన్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కె ఎల్ రావు సేవలు వారి ఔన్నత్యాన్ని కొనియాడారు.

## కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఫార్ములా రూపొందించాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించేలా ఫార్ములా రూపొందించాలని, రాష్ట్ర కోకో బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు రుద్రరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు. సదస్సులో కోకో రైతుల సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోకో పంటను మరింతగా ప్రోత్సహిస్తామని, ప్రస్తుతం ఉన్న 75 వేల ఎకరాలకు అదనంగా మరో లక్ష ఎకరాలలో కోకో పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తామని ప్రకటించిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేలా ఫార్ములా రూపొందించి కోకో గింజలకు ధర నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, కోనేరు సతీష్ బాబు మాట్లాడుతూ కోకో రైతులంతా రైతు ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పడి భవిష్యత్తులో తమ కోకో గింజలను మార్కెటింగ్ చేసుకునేలా కోకో రైతులంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటీయూ ఆర్.లింగరాజు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచీకరణ విధానాల వలన విదేశీ ట్రేడింగ్ అగ్రిమెంట్స్తో వాణిజ్య, వ్యాపార పంటల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కోకో రైతులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సదస్సులో ఎస్. నాగబాబు, పి.ప్రసాద్,వి. వెంకటేశ్వరరావు,తూంపాటి అజయ్ కుమార్, ఎం.మురళీ, నల్లూరి బాపనయ్య, వివిధ గ్రామాల కోకో రైతులు పాల్గొన్నారు.

### మధ్యవర్తిత్వం- దేశం కోసం పై అవగాహన సదస్సు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఒక వారం రోజులపాటు 'మధ్యవర్తిత్వం–దేశం కోసం' అంశం పై వివిధ రకాల అవగాహన సదస్సులు నిర్వహించామని అందులో భాగంగా మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శ్రీదేవి ఏలూరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ న్యాయ వాదులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి న్యాయవాది తమ కక్షిదారులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించు కోవడం వల్ల కలిగే ఉపయోగాల పైన అవగాహన కలిగించాలని, పరిష్కారానికి మార్గమైన అనుకూలమైన కేసులను మధ్యవర్తిత్వా నికి రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు, కక్ష దారులు ఉపయోగించుకుని కేసులు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనె సీతారాం,న్యాయవాదులు పాల్గొన్నారు.

### నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని పి అంకంపాలెం గ్రామ శివారులో నాటు సారా స్థావరం గుర్తించిన ఎక్సైజ్ శాఖ అధికారులు దాడి చేసి 5 లీటర్ల నాటు సారాయి,200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని ఎక్సైజ్ సిఐ కె.శ్రీనుబాబు తెలిపారు ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం జుజ్జువరపు జయరాజు పోరాటం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జుజ్జువరపు జయరాజు 55వ జయంతి పురస్కరించుకొని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జుజ్జువరపు ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బేతాళ సుదర్శనం ఆంధ్రప్రదేశ్ భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని జయరాజు చిత్రపటానికి పూలమాల అర్పించి కేక్ కటింగ్ చేశారు ప్రతి ఒక్కరు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల కోసం గళం ఇప్పాలని ఉద్యమానికి కొత్త రూపు తీసుకొచ్చింది జయరాజు అని వారి లేని లోటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు తీరనిలోటని తెలియజేశారు. ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ యువత జయరాజుని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వారి సేవలు వెలలేనియని వారి స్ఫూర్తిని కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కందుల రమేష్ ఎస్సీ ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటక్షన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేతర అజయ్ దళిత సేన అధ్యక్షులు జుజ్జువరపు రవి ప్రకాష్ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు గుడూరు రాజేష్ బాబు దళిత నాయకులు బయ్యారపు కుటుంబరావు మేతర అశోక్ జెర్రీ పోతుల జై కుమార్ బద్ది జగ్గారావు బేతపూడి నారాయణస్వామి ప్రసాద్ చిన్న బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఆకుల వెంకట్ పుట్టినరోజు వేడుకలు






ఉండి,మేజర్ న్యూస్ : ఉండి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఎన్టీవీ రిపోర్టర్ దివంగత జర్నలిస్టు ఆకుల వెంకటరావు (వెంకట్) పుట్టినరోజు వేడుకలు ఉండి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బురిడీ సురేష్ బాబు, కొక్కిరిగడ్డ ఇశ్రాయేలు బాబు ఆధ్వర్యంలో ఉండి గ్రామంలోని కలిదిండి అబ్బాయి రాజు జన్మభూమి పార్క్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకట్ పుట్టినరోజు కేకును అధ్యక్ష కార్యదర్శులు, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో పిల్లల చేత కట్ చేయించి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వెంకట్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు, ఇశ్రాయేలు బాబు మాట్లాడుతూ వెంకట్ భౌతికంగా ఉండి ప్రెస్ క్లబ్ కి దూరమైనప్పటికి తనతో క్లబ్బుకున్న అనుబంధం మరువలేనిదని ఎన్టీవీ రిపోర్టర్ గా ప్రజా సమస్యలపై ఎన్నో కథనాలు ప్రచురించాడని ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లడంలో ఎప్పుడు ముందుండేవాడని వారు అన్నారు వెంకట్ ను ఆదర్శంగా తీసుకుని ఎంతోమంది జర్నలిజంలోకి వచ్చారని అటువంటి వ్యక్తి మన మధ్య లేడు అనే మాట కూడా ఉండి ప్రెస్ క్లబ్ సభ్యులు తట్టుకోలేకపోతున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఈతకోట యాకోబు రాజు, తాడి వెంకటరమణ, గడి నరేంద్ర, బొండాడ సత్య, ఎన్టీవీ ఉండి నియోజకవర్గ కొత్త రిపోర్టర్ ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకట్ స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో ఉండి భీమవరం తదితర ప్రదేశాలలో దాదాపు 200 మందికి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేయడం జరిగింది. ఆహార పట్లాలు పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ వెంకట్ మిత్రులను అభినందించారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



ఏలూరు,మేజర్ న్యూస్ : అప్పుల బాధ తాళలేక తాపీ మేస్త్రి ఉరివేసుకుని సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు అశోక్ నగర్ ఏటిగట్టు ప్రాంతానికి చెందిన కీర్తి సత్యనారాయణ (45) తాపీ పనులు చేస్తూ కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. ఆర్థిక అవసరాల నిమిత్తం కొన్నిచోట్ల ఇతను అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక ఇంటి వద్దనే సోమవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు విచారణ చేపట్టారు.

# నైట్ వాచ్ మెన్ జీతాలు చెల్లించాలి

**– ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు**






**ఏలూరు:** ప్రభుత్వ పాఠశాలలలో రాత్రిపూట కాపలాదారుగా పనిచేస్తున్న నైట్ వాచ్ మెన్ జీతాలు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నైట్ వాచ్ మెన్ జీతాలు చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ 2023 మే 1న రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇంటర్నెట్ ద్వారా విద్య అభ్యసించేందుకు ఉపయోగించే కంప్యూటర్ పరికరాలు భద్రపరచడానికి అప్పటి వైసిపి ప్రభుత్వం నైట్ వాచ్ మెన్ నెలకు రూ.6 వేల జీతంతో ప్రమోట్ చేసిందన్నారు. అప్పటినుండి నైట్ వాచ్ మెన్ లు పనిచేస్తున్నారని గౌరవ వేతనం మాత్రం నెలల తరబడి చెల్లించడం లేదని విమర్శించారు. దీంతో వారి కుటుంబాల జీవనం చిన్నాభిన్నం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు సంచాలకులు అవధానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ ధర్నాలో కోండ్రు వెంకటేష్,బోయిన జాన్, చవటపల్లి రత్నరాజు,నల్లమిల్లి ఇమ్మానుయేలు, చాంద్ర రవికుమార్,చంటియ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవే చేయడం అదృష్టం : ఎం.పి.పి.హరిబాబు



**ఉండి,మేజర్ న్యూస్** : సేవ చేయటం కూడా అదృష్టంగా భావించాలని ఉండి మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరినారాయణరాజు (హరిబాబు) అన్నారు. మంగళవారం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉండికి చెందిన పేద కుటుంబం తాడేపల్లి శ్రీనివాస్,కనకదుర్గ దంపతులకు రూ 20 వేలు ఆర్థిక సహాయాన్ని క్లబ్ అందించింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్సులు డాక్టర్ గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాద్ రాజు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవటం మానవత అనిపించుకుంటుంది అన్నారు. సెకండ్ వైస్ ప్రెసిడెంట్ ముదునూరి శివరామరాజు మాట్లాడారు.దాతలు గొట్టుముక్కల రాము,పెన్మెత్స వెంకట జగన్నాధరాజు, రంగప్రసాదరాజు, కాగిత మహంకాళి,శివరామరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, ద్వారపూడి నారాయణ రెడ్డి,భూపతిరాజు హరనాధరాజులు సహాయం అందించారు. కార్యక్రమంలో బుద్ధరాజు సుబ్బరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

# శుద్ధ నీటి సమస్యను పరిష్కరించండి





కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ : జలజీవన్ మిషన్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన బోరు నుంచి వచ్చే నీరుతో శుద్ధ రావడంతో ఆ నీరు త్రాగుట వలన కీళ్ల నొప్పులు ,నడుము నొప్పి వంటి సమస్యలు వస్తున్నాయని బాధితులు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా బోడిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంకాల గూడెం ఎస్సీ పేటలో పరిసరాలు అపరిశుభ్రంగా మంచినీటి ట్యాంకు వద్ద ఉండటంతో కలుషితమైన నీరు త్రాగి రోగాలు బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాల్ వద్ద మంచినీటి ట్యాంకు, గేట్ వాల్, పూర్తిగా మట్టితో,మురుగునీరుతో చెత్తాచెదారం ఉండుటవలన గేట్ వాల్ ద్వారా మురికి త్రాగు నీటిలోకి చేరుట వలన నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నదని అక్కడ ప్రజలు అంటున్నారు.

వర్షాకాలం,డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు పోవుటకు మార్గం లేక దోమల బెడద ఎక్కువగా ఉంటుందని డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అనంతరం ట్యాంక్ కింద పిచ్చి మొక్కలతో చెత్త చెదారం ఉండడంతో రాత్రి వేళల్లో గృహములలోకి పాముల బెడద ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.ట్యాంకు పరిసర ప్రాంతాలలో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని,ట్యాంకు వద్దకు మద్యం తెచ్చుకొనే మద్యం సేవిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థుల చేరికలపై దృష్టి సారించాలి

**– వార్డెన్లకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్** : జిల్లాలోని వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరిగిందని, చేరికలు కూడా అదే స్థాయిలో పెరిగేందుకు వసతి గృహాల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి గూగుల్ మీ ద్వారా వసతి గృహాల నిర్వహణపై జిల్లా ఎస్సీ, ఎస్టి, బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, విద్యార్థులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులను ఆప్యాయంగా బాగున్నారా? అని పలకరించారు. విద్యార్థులు ఎంతో సంతోషంతో బదులిచ్చారు. బాగా చదువుకోవాలని సూచించారు. జిల్లాలోని వసతి గృహాలలో ఇప్పటికే ఎన్నో మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా ప్రయత్నం చేశామన్నారు. వసతి గృహాల్లో ముఖ్యంగా టాయిలెట్స్, డ్రైనేజీలు, త్రాగునీరు ఇబ్బంది ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని, కిటికీలకు కూడా దోమల మ్యాట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దోమతెరలు, మంచాలు ఇవ్వడం జరిగిందని, దోమతెరలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఆట పరికరాలు వచ్చాయని ప్రశ్నించారు. విద్యార్థులు ఆహారం తినేటప్పుడు తప్పనిసరిగా చేతులను కడుక్కోవాలని, అలాగే బయట పదార్థాలను తినకూడదని సూచించారు. గూగుల్ మీట్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప రాణి, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారి, వివిధ వసతి గృహాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం పలికిన నేతలు









**ఏలూరు,మేజర్‌న్యూస్** : పలు కార్యక్రమాల నిమిత్తం మంగళవారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి ,నాదెండ్ల మనోహర్‌కి కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలు వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డి.సి.ఎం.ఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న), ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రీ రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ ప్రసాద్,పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

# వ్యవసాయంతో పాటు,పాడి పశువులను అభివృద్ధి చేయాలి





**- రైతులకు మంత్రి నాదెండ్ల హితవు**
**- చొదిమెళ్ళలో పశువైద్య శిబిరం,**
**లేగదూడలు అందాల పోటీలు ప్రారంభించిన మంత్రి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు మండలం చోదిమెళ్ళ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం పశువైద్య శిబిరం,లేగదూడలు అందాల పోటీలను జిల్లా ఇంచార్జ్ ,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఏలూరు శాసనసభ్యులు బడేటి వెంకట రాధాకృష్ణయ్య (చంటి) సంయుక్తంగా ప్రారంభించి,లేగ దూడల జాతి,తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలోజిల్లా ఇంచార్జ్ ,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులకు అదనపు ఆదాయం ఇచ్చేది పాడి పశువులని, పాడిపశువుల కొనుగోలుకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అభివృద్ధి చెందాలని మంత్రి చెప్పారు. దేశంలో మన రాష్ట్రం అన్ని రంగాలను అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. ఈ గ్రామంలో పశు వైద్య హాస్పటల్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ లోపుగా పశువైద్యాధికారిని వారానికి నాలుగు రోజులు ఈ గ్రామానికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. లేగ దూడలు,ఆవు పెయ్యలు అందాలపోటీలలో గెలిచిన మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులుగా ట్రోఫీలు,మందులు కిట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్,జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, శాసనసభ్యులు బడేటి వెంకట రాధాకృష్ణయ్య (చంటి) ఆయా రైతులకు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, విజయవాడ ప్రాంతీయ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి టి.గోవిందరాజు,మండల వివిధ శాఖల అధికారులు, పాడి రైతులు, గ్రామ ప్రజలు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నటులు కోట,బి సరోజదేవి మృతికి సంతాపం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అమీనా పేట నందు జరిగిన జిల్లా రచయితల సంఘం సమావేశంలో ప్రముఖ సినీ కళాకారులు పద్మశ్రీ కోట శ్రీనివాస రావుకు,పద్మభూషణ్ బి.సరోజా దేవిలకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు డా.లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నటనలో అపారమైన ఆధిపత్యం కలిగిఉన్నప్పటికీ అది పాత్ర పరిధిలోనే ప్రదర్శించారు.కోటా లోని నటనా విశ్వరూపాన్ని తెలుగు చలన చిత్ర పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోలేక పోయిందనిదని అన్నారు.తెలుగు సినీ పరిశ్రమలో మొట్ట మొదటిసారి స్టైల్‌ను తీసుకువచ్చిన గొప్ప నటి బి. సరోజా దేవి అని అన్నారు. నంది అవార్డు గ్రహీత మహ్మద్ ఖాజవలీ మాట్లాడుతూ ఎటువంటి పాత్ర ఇచ్చినపప్పటికి ఆ పాత్రలో అద్భుతమైన నటనతో మెప్పించిన విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు అని అలాంటి మహా నటుడి చేతుల మీదుగా 5వేల రూపాయల బహుమతి అందుకోవడం ఒక కళాకారుడిగా తనకు దక్కిన గొప్ప గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి లేళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ చలన చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన తారామణి సరోజా దేవి అని అన్నారు. కార్యదర్శి నాగాస్త్ర మాట్లాడుతూ విలనిజంకు ఒక నూతన ఒరవడిని సృష్టించడమే కాకుండా, నవరసాలను అలవోకగా పండించిన అరుదైన నటుడు కోటా అని అన్నారు.

# ఎస్సీ ఎస్టీలపై దాడులు అరికట్టాలి

**- షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు**
**రామ చందర్‌కు వినతి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో ఎస్సీ ఎస్టీల దళితులపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, బిఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ ఫౌండర్ కోనా జోసెఫ్ కోరారు. మంగళవారం భీమవరం విచ్చేసిన జాతీయ షెడ్యూల్డ్ కులముల కమీషన్ మెంబర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వడ్డేపల్లి రామచందర్, జాతీయ షెడ్యూల్డ్ కులముల కమీషన్ డైరెక్టర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డా జి సునీల్ కుమార్ బాబుకు వినతిపత్రాన్ని అందించారు. ముందుగా బిఆర్ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ స్త్రీలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, వర్గీకరణతో కొంతమంది మాలలు, మాదిగలు విడిపోయి ఘర్షణలకు లోనవుతున్నారని, ఎస్సీ ఎస్టీ కేసులు చాలా వరకు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని, ఎస్టీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా అమలు చేయాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వారు వేరే రాష్ట్రాలకు వెళ్లకుండా భీమవరంలోనే ఒక స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు లోన్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎస్సీ పేటలలో డ్రైనేజీ సదుపాయాలను మెరుగు పర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, కేసి రాజు, గంటా సుందర్ కుమార్, బి కమలాకర్, టీ ప్రశాంత్, పి ముసలయ్య, బుంగ ఆదమ్, టీ రాజశేఖర్, సంపత్ రావు, గాతల సందీప్, వి రత్నారాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటల బీమా ఆవశ్యకతపై అవగాహన



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ,మునమర్రు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో భాగంగా రైతులకు పంట బీమా ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగింది. రైతులందరూ ఎకరాకు 210 రూపాయలను ప్రీమియంగా చెల్లిస్తే 42,000 వరకు బీమా పొందగలుగుతారని తెలియజేశారు. అకాల వర్షాలు ,తుఫాన్ల ప్రభావం వలన పంట నష్టపోతే ఈ బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులకు వివరించారు. నారుమడులలో మరియు ప్రధాన పొలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మండల వ్యవసాయ అధికారిణి స్పందన వివరించారు. గ్రామంలో నీటి సమస్యలు గురించి తెలుసుకొని సంబంధిత శాఖ అధికారులకి తెలియజేశారు. ఈకార్యక్రమంలో నీటిపారుదలశాఖ అధికారులు, రైతులు,గ్రామవ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ,మావుళ్ళమ్మ, మారెమ్మ అమ్మవార్లకు ఆషాఢం సారె



**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండలంలోని కొంతేరు గ్రామంలో వేంచేసియున్న గ్రామదేవతలు శ్రీశ్రీ కనకదుర్గమ్మ,మావుళ్ళమ్మ, మారెమ్మ అమ్మవార్లకు మహిళలుసోమవారం రాత్రి ఆషాఢం సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకముగా శాకాంబరీ అలంకరణ చేశారు.

## తలసేమియా కేంద్రంలో సేవలు భేష్

**- ఎం.పీ.పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీలో బ్లడ్ బ్యాంకు,తల సేమియా చికిత్స కేంద్రాన్ని ఎం.పీ.పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులుబడేటి చంటి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ రాజకీయాలకు తావు లేకుండా డాక్టర్ ఎంబీవీస్వీ ప్రసాద్ , సేవ భావం గల వ్యక్తులతో మంచి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీ వచ్చిన మూడు నెలలలోనే బ్లడ్ బ్యాంకులో పాడైన మిషనరీ ని బాగు చేయించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా రక్త నిల్వలను పెంచడం, తల సేమియా చిన్నారులకు వారానికి రెండుసార్లు రక్తమార్పిడి చికిత్స నిర్వహించడం, ప్రస్తుతం ఉన్న రెండు డయాలసిస్ మిషన్లకు, అదనంగా దాతల సహకారంతో మరో రెండు ఏర్పాటు చేసి త్వరలో డయాలసిస్ సేవలు అందించాలనుకోవడం అభినందనీయమని అన్నారు. ఎం.పి. పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ తల సేమియా కేంద్రంలోని సేవలు బాగున్నాయని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేక తల సేమియా చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం, ముఖ్యంగా తల సేమియా,సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎంబివిఎస్ వి ప్రసాద్,వైస్ చైర్మన్ జే.సత్యనారాయణ రాజు,గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శశిధర్ బాబు,రెడ్ క్రాస్ కార్యదర్శి బెన్నీ,కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్, పి శ్రీరామరాజు,ఎం.అజయ్ బాబు, బి.లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ సబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.